సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 10 జూన్ 2024
పేజీలు : 8

# నేటి నుంచి యధావిధిగా ప్రజావాణి....

★ప్రజావాణిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ★జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 09):ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా...

▶▶ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ▶▶ మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): ఆర్యవైశ్యులకు అన్ని విధాలగా ఎల్లప్పుడూ అండదండగా ఉంటానని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని ఎస్ వై ఆర్ గార్డెన్ లో మీర్పేట్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సమావేశానికి విట్టా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..... నూతన కార్యవర్గానికి సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘాలు తమ సామాజిక వర్గంలో వెనకబడ్డ వారికి ఉన్నత విద్యా అభ్యసించడానికి మంచి ర్యాంకులు సాధించిన వారికి స్కాలర్షిప్లు అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వపరంగా ఏ సహాయ సహకారం కావాలన్నా తన వంతు సహాయం అందజేస్తానని సబితా రెడ్డి అన్నారు. అంతకుముందు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయించు నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రవీందర్ గుప్త, కోశాధికారి శ్యాం ప్రసాద్ గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మంచన శుభ కుమార్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శి వి. నాగ శంకర్ గుప్తా, అదనపు కోశాధికారిగా పబ్బా రాజు గుప్తా, పిఆర్ఓ కోకొండ లక్ష్మణ్ గుప్తా, మీడియా కన్వీనర్ గా అన్నారం సురేష్ గుప్తాలతో పాటు గౌరవ సలహాదారులు సలహాదారులు ఉపాధ్యక్షులు వాసవీ మాత సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా 2లో

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

▶▶ పరీక్షకు **4277** మంది అభ్యర్థులు హజరు,**1191** మంది అభ్యర్థులు గైర్హజరు ▶▶ గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డి,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జూన్09)ఃజిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.జిల్లా వ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాల్లో 5468 మంది అభ్యర్థులు పరీక్ష రాయల్సి ఉండగా 4277 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు.1191 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హజరయ్యారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోభస్తును ఏర్పాటు చేశారు.వికారాబాద్ జిల్లాలో సాయి డెంటల్ కళాశాల, శ్రీ అనంత పద్మనాభ కళాశాల, సిదార్థ జూనియర్ కళాశాలల నందు నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. మిగతా 3లో

# వ్యాపార భాగస్వామితో వివాదాల నేపథ్యంలో వ్యాపారి కిడ్నాప్

– అప్రమత్తతో వ్యవహరించి వ్యాపారిని కాపాడిన నార్సింగి పోలీసులు




గండిపేట్, మేజర్ న్యూస్(జూన్ 09): వ్యాపార లావాదేవీల నెలకొన్న వివాదం నేపథ్యంలో ఓ వ్యాపారిని వ్యాపార భాగస్వామి కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. పోలీసుల అప్రమత్తతతో బాధితుడ్ని కిడ్నాపర్ల నుంచి కాపాడారు. ఈ సంఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా నందికొట్కూరు గ్రామానికి చెందిన శేషు వర్ధన్ రెడ్డి (38) నగర శివారు గండిపేట్ మండల పరిధిలోని హైదర్ షాకోట్ ఫోర్ టు వ్యూ అపార్ట్మెంట్లో ఉంటూ గోల్డ్ ఎలక్ట్రానిక్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతని వ్యాపార భాగస్వామి కర్నూలు జిల్లా ఎన్ఆర్ పేట్ ప్రాంతానికి చెందిన అందే క్రాంతి కుమార్తో వ్యాపార ఆర్థిక లావాదేవీల్లో ఇరువురి మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. మిగతా 2లో

# ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ విజేతలు

★ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి
★ నత్తి మైసయ్యను అభినందించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 09)ః ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ విజేతలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం 277ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా భారతదేశంలో ప్రజల చేత ప్రజల కొరకు ప్రభుత్వాలు ఏర్పడే ప్రజాస్వామిక దేశం భారత దేశమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా పలువురు మేధావులు ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను సమీక్షించి అత్యున్నత రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే,దేవుళ్ళు ప్రజలే రారాజులు. మిగతా 3లో

# పెద్దఅంబర్పేట ఈదుల చెరువు కబ్జా

▶▶ ఏకంగా ఎఫ్టిఎల్ పరిధిలోంచి రోడ్డు నిర్మాణం
▶▶ ఉషశ్రీ ఎన్క్లేవ్ వెంచర్ నిర్మాణదారుల నిర్వాకం
▶▶ శరవేగంగా సాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు
▶▶ పత్తాలేని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు
▶▶ పుష్కలంగా స్థానిక నాయకుల అండదండలు
▶▶ ప్రతిగా వెంచర్లో ప్లాట్లు లబ్ధిపొందన్న నాయకులు
▶▶ ఇరిగేషన్ డీఈఈ పాత్ర పై పలు అనుమానాలు ?
▶▶ ముడుపులు అందినట్లుగా గుప్పుమంటున్న ఆరోపణలు ?
▶▶ ప్రశ్నార్థకంగా మారనున్న ఈదుల చెరువు ఉనికి



పెద్దఅంబర్పేట ఈదుల చెరువులో అక్రమంగా చేపడుతున్న కల్వర్టు నిర్మాణం

అబ్దుల్లాపూర్మెట్, మేజర్న్యూస్ (జూన్ 09) : పెద్దఅంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల చెరువులో అక్రమ నిర్మాణం జరుగుతుంది. ఉషశ్రీ ఎన్క్లేవ్ వెంచర్ నిర్మాణదారులు ఏకంగా ఎఫ్టిఎల్ పరిధిలోంచి కల్వర్టు నిర్మాణం చేపడుతూ తమ వెంచర్లోకి రోడ్డును వేస్తున్నారు. మిగతా 2లో

# ప్రతి పల్లెకు రహదారులను తీర్చిదిద్దుతాం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## – షాద్‌నగర్‌లో పాత జాతీయ రహదారి తారు పనుల ప్రారంభం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 09): షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు రహదారులను నిర్మించి తీర్చిదిద్దుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో పాత జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు తారు వేసే పనులను స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాలు, పల్లెలు బాగుపడాలంటే రహదారులు బాగుండాలన్నారు. రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటే ప్రజల కష్టాలం సగం తీరినట్లేనన్నారు. రోడ్డు విస్తరణ పనులకు రూ.45 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. రోడ్డును నాణ్యత ప్రమాణాలను పాటించి వేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లెకు రహదారులను నిర్మించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెంకట్‌రెడ్డి, డీఈ రవీందర్, ఏఈ రాజశేఖర్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, కృష్ణవేణి, జమ్రుత్‌ఖాన్, రాజేందర్‌రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, యాదగిరియాదవ్, సర్వర్‌పాషా, నల్లమోని శ్రీధర్, ప్రవీణ్, నరేష్, లింగారెడ్డిగూడ అశోక్, సురేష్, అజ్మత్‌బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా...





***మొదటిపేజీ తరువాయి...*** నూతన అధ్యక్షుడు మంచన ప్రేమ్ మాట్లాడుతూ... ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వాలు పెంచుతామని, మహాసభ నియమ నిబంధనాల మేరకు సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా,రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త, కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్త,జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా, జిల్లా మహాసభ కోశాధికారి బిల్లికంటి కిరణ్ గుప్తా, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్ గుప్త, మీర్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఏ.కామేష్ రెడ్డి, దీప్ లాల్ చౌహన్, వాసవీ కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ చైర్మన్ తెరిట్పల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు పచ్చిపులుసు రామచంద్రమూర్తి గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇరువేంటి సురేష్ గుప్తా, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దఅంబర్‌పేట ఈదుల చెరువు కబ్జా



చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు

***మొదటిపేజీ తరువాయి...*** ఇప్పటికే కల్వర్టు నిర్మాణ పనులు ముగింపు దశకు చేరకున్నాయి. పెద్దఅంబర్‌పేట నుంచి ఈ వెంచర్‌లోకి వెళ్లాలంటే ఈదుల చెరువు అడ్డంగా ఉంది. సుమారు 3కిలోమీటర్లు మేర చెరువు చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. అదే చెరువు గుండా వెళితే 1 కిలోమీటర్‌లోనే వెంచర్‌లోకి చేరుకోవచ్చు. చెరువు గత 5 సంవత్సరాలుగా పూర్తిస్థాయి నీటి మట్టంతో ఉండటంతో రోడ్డు నిర్మాణం సాధ్యం కావటం లేదు. ప్రస్తుతం చెరువులో నీరు అడుగంటడంతో కబ్జాదారులు తమ కార్యచరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎన్నికల సందడిని ఆసరాగా చేసుకున్న నిర్మాణదారులు గుట్టుచప్పుడుగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఎన్నికలు ముగిసి ఫలితాలు వచ్చిన యధేశ్చగా కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు అటు వైపు కూడ చూడకపోవడం గమనార్హం. ఈ విషయంలో కొంత మంది స్థానిక నాయకుల అండదండలు వెంచర్ నిర్మాణదారులకు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందుకు గాను ప్రతిఫలంగా సదరు నాయకులకు వెంచర్‌లో ఖాళీ ప్లాట్లను కెటాయించనున్నట్లు విశ్వాసనీయ సమాచారం. దీంతో పాటు ఈ అక్రమ నిర్మాణం వెనుక ఇరిగేషన్ డీఈఈ పాత్ర ఉన్నట్లు పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. సదరు అధికారికి భారీగా ముడుపులు అందినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక నాయకుల అండదండలతోనే ఈదుల చెరువు పరిధిలో వెంచర్ నిర్మాణదారులు తమ ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువును కబ్జా చేసి యధేశ్చగా కల్వర్టు నిర్మాణం చేపడుతున్న ఉషశ్రీ వెంచర్ ఎన్‌క్లేవ్ నిర్మాణదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని కబ్జాకు గురైన ఈదుల చెరువును కాపాడాలని గ్రామస్తులు, మత్స్యకారులు కోరుతున్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 09):ఆమనగల్లు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1994–95 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం షాద్‌నగర్ రోడ్డులోని వెంకటనర్సింహ్మా గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడ్డ పూర్వవిద్యార్థులంతా 30యేండ్ల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఉదయాన్నే ఫంక్షన్‌హాల్‌కు చేరుకొని తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ పర్యావరణ పరిరక్షణలో తాము సైతం అంటూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని ప్రతినబూనారు. అదేవిధంగా 10వ తరగతి, ఇంటర్‌మీడియట్‌లో ప్రతిభచూపిన తమ మిత్రుల పిల్లలకు మెమెంటోలను అందజేసి సత్కరించి అభినందించారు. ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని రక్షించేలా ఇప్పటికి 42 మార్లు రక్తదానం చేసన తమ బ్యాచ్‌కు చెందిన శిరందాస్ జగదీశ్వర్‌ను జ్ఞాపికతో సత్కరించి అభినందించారు. అంతేగాకుండ తమ బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్నేహహస్తం ఫౌండేషన్ ద్వారా చేసిన, చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేలా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులైన స్నేహహస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, హుజూర్‌నగర్ సి.ఐ గజ్జె చరమందరాజు, అధ్యక్షులు తల్లోజు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పెరికేటి యాదయ్య, ఉపాధ్యక్షులు సింగంపల్లి శ్రీను, కోశాధికారి యాదయ్య, పున్న వెంక టేష్, శిరందాసు జగదీశ్వర్, ఎం.డ జహంగీర్, విడియాల ఆనంద్ తదతరులు పాల్గొన్నారు.

# వ్యాపార భాగస్వామితో వివాదాల నేపథ్యంలో వ్యాపారి కిడ్నాప్

***మొదటిపేజీ తరువాయి...***

ఈ నేపథ్యంలో శేషవర్ధన్ రెడ్డి క్రాంతికి కొంత నగదు చెల్లించాల్సి ఉందని ఇరువురి మధ్య కొంతకాలంగా గొడవలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి నార్సింగి రోటరీ వద్ద మారుతి ఎస్ క్రాస్ వాహనం (టి ఎస్ 07 హెచ్ ఏ 1221) వాహనంలో శేష వర్ధన్ ఉండగా అందే క్రాంతి అతని స్నేహితుడు కళ్లెపు సందీప్ (36) సహకారంతో శేష వర్ధన్ ను కిడ్నాప్ చేశారు. కాగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. కారులో రక్తపు మరకలు ఉండడంతో కారులో ఉన్న ఫోనును తీసుకెళ్లారు. రాత్రి పది గంటల ప్రాంతంలో శేషవర్ధన్ భార్య అరుణ శేషవర్ధన్ ఫోనుకు కాల్ చేసి అడగడంతో జరిగిన విషయాన్ని పోలీసులు ఆమెకు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తును ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా క్రాంతి ప్రజా (ఏ పి 39 క్యుటి 9900) వాహనంలో కర్నూలు వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల పోలీసుల సహకారంతో క్రాంతి వాహనాన్ని పట్టుకొని శేష వర్ధన్ రెడ్డిని కాపాడారు. ఈ మేరకు క్రాంతి, కళ్లెపు సందీప్ లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# బిజేపీ నాయకుడు మృతి



షాబాద్ మేజర్ న్యూస్ : నక్కలపల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల బీజేపీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి ఈ రోజు ఉదయం: 4:30 ని:లకు మృతి చెందారు.బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్ అధ్వర్యంలో ఆయన ఆత్మ శాంతికి మధ్యాన్నం 1బీ00 గంటలకి షాబాద్ చౌరస్తా లో బిజేపీ నాయకులు నివాళులు అర్పించారు, కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిరణ్,రాము,బర్క శ్రీశైలం, హరీష్, మహేష్,రవి గౌడ్,పుడూర్ శ్రీశైలం, లంబడి రాజు,నవీన్ రవిగౌడ్ లు పాల్గొన్నారు.

# అభయ ఫౌండేషన్‌లో 45 రోజుల కోర్సు ముగిసింది



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 09): అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 45 రోజుల బ్యూటిషన్ కోర్సు ఆదివారంతో ముగించడం జరిగింది. ఈ కోర్స్ పూర్తి చేసిన వారికి బ్యూటిషన్ కిట్టుతో పాటు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ 45 డేస్ బ్యూటిషన్ నిర్వహించడానికి లయోల స్కూల్ ప్రిన్సిపల్ దినావన్ రావు, లయన్ కె.వి.రమేష్ రాజు సహకరించారు. అలాగే బాలచంద్ర స్వామిజీ 45 రోజులు కోర్సు ఇప్పించి, విద్యార్థులకు వసతి కల్పించి వారికి స్పిన్ సెలూన్ షాపులలో ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఉద్యోగాలు పొందిన 22 మందికి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ప్రిన్సిపల్ దీనవాన్ రావు, లయన్ కె.వి.రమేష్ రాజు లు సూచనలు, జాగ్రత్తలు చెప్పి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని వివరించారు. తర్వాత లయోలా స్కూల్ ప్రిన్సిపల్ ఈ 20 రోజుల కి స్కూల్లో గదుల సదుపాయం కల్పించినందుకు అభయ ఫౌండేషన్ నుంచి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ తరపున కోఆర్డినేటర్ మంగ, బ్యూటిషన్ టీచర్ అరుణ, లయల స్కూల్ ప్రిన్సిపాల్ దీనవన్ రావు, లయన్ కె.వి.రమేష్ రాజు పాల్గొని సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.

# జ్ఞానం అంటేనే అంబేడ్కర్

● కీసరలో వైభవంగా 123 వారం జ్ఞానమాల కార్యక్రమం

● అతిథిగా చిర్యాల్ మాజీ సర్పంచ్ పులగుర్ల లావణ్య శ్రీనివాస్



కీసర,మేజర్ న్యూస్:జ్ఞానం అనే పదానికి నిదర్శనం భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనని చిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ పులగుర్ల లావణ్య శ్రీనివాస్ పేర్కొన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జ్ఞానమాల 123వ కార్యక్రమం కీసర మండల కేంద్రంలో వైభవంగా ఆదివారం జరిగింది. ఈ మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ దంపతులు భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిం చి జై భీమ్ నినాదాలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని అంబేద్కర్ గారిని ప్రపంచంలోనే మహోన్న తమైన వ్యక్తిగా



పేర్కొంటున్నారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడు అని పొగిడారు. మహిళలుబిసామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, కీసర రామాలయ చైర్మన్ నాయకపు వెంకటేష్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కర్రె గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి మల్లారెడ్డి, రామిడి రాంరెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చినింగని బాలరాజ్, బిఆర్ఎస్ చీర్యాల్ గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు కోల విజయ్ కుమార్ యాదవ్, సంఘం మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్, గంగి ఆంజనేయులు, మాజి ఉప సర్పంచ్ బర్లపాటి రమేశ్, ఒగ్గు శ్రీనివాస్, బర్లపాటి సురేందర్, కొనింటి నర్సింగ్ రావు, తాళ్ళ రవి, మొగుళ్ళ రాజీ రెడ్డి, యంజల అశోక్ గౌడ్,గూదే మల్లేష్, ఎర్ర సాయిలు, పండుగ రాజ లింగం ముదిరాజ్, బత్తుల కుమార్ ,బక్కని కిరణ్ ,కీసర మండలం అంబేద్కర్ సంఘం, కోశాధికారి శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు: కంచెమిది సంతోష్, బత్తుల ఆంజనేయులు, కట్ట శంకరయ్య, మహిళలలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడికి జేజేలు

## కీసరలో భాజపా నేతల సంబరాలు

కీసర,మేజర్ న్యూస్:కీసర మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు నరేంద్రమోదీ మూడో సారి ప్రధాని గా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా స్వీట్లు పంచుకొని,మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.మోదీకి జేజేలు పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిలు కోల బాలరాజు యాదవ్, వంగేటి బాపి రెడ్డిల ఆధ్వర్యంలో.. ఘనంగా నిర్వహించారు.బీజేపీ సీనియర్ నాయకులు బోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకటరెడ్డి,మేడ్చల్ కన్వీనర్ బోడ శ్రీనివాస్ రావులు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు బిజెపి ప్రభుత్వమే అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమ పాలన కేవలం నరేంద్ర మోడితోనే సాధ్యం అని తెలియజేశారు.భారత్‌లో విద్య, వైద్యం, న్యాయం పై ప్రత్యేక దృష్టి పెడుతోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు కృష్ణ యాదవ్, బిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దోబ్బల శ్రీశైలం, చినంగిని సుధాకర్, నల్లా వెంకటరెడ్డి, మహేందర్ యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, శ్రీధర్



మాదిరాజు, పొట్ట ఆంజనేయులు, నాగరాజు మాదిరాజు, ఉట్కూరి పవన్ గౌడ్, కోల మల్లేష్ యాదవ్,బండారి శ్రీనివాస్ రెడ్డి, రావుల ముత్యం, బాలకృష్ణ, కృష్ణ యాదవ్, శ్రీకాంత్ మాదిరాజు, నవీన్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, రవీందర్ యాదవ్, కుర్రి రమేష్, గోసుల శ్రీనివాస్,సత్యనారాయణ మాదిరాజు, బాలెష్ ,పాపయ్య, బాలకృష్ణ రెడ్డి, బత్తుల కుమార్, బత్తుల ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష



వికారాబాద్‌లో గ్రూప్-1 పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.



గ్రూప్-పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

*మొదటిపేజీ తరువాయి...*

అదే విధంగా జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ,గౌతమి కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను,బృంగీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పరిశీలించారు.అదే విధంగా జిల్లా కేంద్రంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల,గౌతమి కళాశాల,కొత్తగడిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.

## ప్రజాస్వామ్యంలో

# ప్రజలే అంతిమ విజేతలు

*మొదటిపేజీ తరువాయి...*

.ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి వారి మనుగడకు పాటు పడాలని అన్నారు.అధికార మదంతో ప్రజలని అణిచివేసి అక్రమాలకు తెరలేపితే ఆయా పార్టీలను ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా పాతాళానికి తొక్కడం జరుగుతుందని, అందుకు నిదర్శనం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుగా గుర్తు చేశారు.రాజ్యాంగాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను సమాన దృష్టితో అభివృద్ధి చేసినప్పుడే దేశ భవిష్యత్తు బంగారుమయమవుతుందని నత్తి మైసయ్య అన్నారు.అదేవిధంగా మల్లాపూర్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొని నత్తి మైసయ్యను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నత్తి విజయ్, కుమార్,చిల్ల అంజయ్య, సగ్గునరసింహ,బండారి సాయి, ఏ రాజేష్, గడ్డంమధు,సవరపు బయన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటికి టిఫిన్ బాక్సులు పంపిణీ



టిఫిన్ బాక్సులు అందిస్తున్న బిజెపి శ్రేణులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 09)ఃచేవెళ్ల పార్లమెంటు స్థానంలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కృతజ్ఞత భావంతో ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోనీ బొంరెడ్డి పల్లి గ్రామంలో ప్రతి ఇంటికి టిఫిన్ బాక్సులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు సూర్యకాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, స్థానిక నాయకులు రాములు, సౌర్ల హరికృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాస్, మహేందర్ గౌడ్, ఆంజనేయులు, ఆంజనేయులు, నరేష్, కిషోర్, బాదేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఆరోగ్యంగానే ఉన్నాను,

# ఎవరు దిగులు చెంద వద్దు

● త్వరలో తాండూరు వస్తాను

● మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి



తాండూరు,మేజర్‌న్యూస్(జూన్ 9)ఃనేను ఆరోగ్యంగానే ఉన్నాను అని ఎవరు దిగులు చెంద వద్దు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం నాడు ఒక ఆస్పత్రి నుంచి ఒక వీడియో విడుదల చేశారు.వైరల్ ఇన్ఫెక్షన్ తో ఆస్పత్రి లో ఉన్నాను అని రెండు రోజుల ల్లో డిచర్జ్ అవుతాను అని పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.డిచార్జ్ కాగానే తాండూరు వస్తాను అని అన్నారు.రోహిత్ రెడ్డి కొన్ని రోజుల నుండి విదేశాల్లో ఉండి అనారోగ్యానికి గురి కావడం వెను వెంటనే రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో ని ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ అయ్యారు.దీంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్పందిస్తూ ఈ వీడియో విడుదల చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్- పరీక్ష

● జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ● పరీక్ష కేంద్రాలను సంద ర్శించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



స్ట్రాంగ్ రూం వద్ద అధికారులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్09)ఃజిల్లా కేంద్రంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాల, గౌతమి జూనియర్ కళాశాల,కొత్తగడిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌ల నందు ఏర్పాటు చేసిన గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్ష కేంద్రాలను ఆదివారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రూప్ - 1 పరీక్షల నిర్వహణ కోసం ఉదయం అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం ఓపెన్ చేసి పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరీక్షలను ప్రశాంత వాతావరణము లో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఆయనతో పాటు అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, ఎ ఓ అమరేందర్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# పొదుపు సంఘాలు నేటి భవిష్యత్తుకు పునాదులు

**నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం 11వ వార్షిక వేడుకలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 09):పొదుపు సంఘాలతో నేటి భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తున్నాయని అన్నారు నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం సభ్యులు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం 11వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నవభారత యూత్ అసోసియేషన్ 11 వార్షిక ఉత్సవాలలో భాగంగా ఉదయం 9 గంటలకు భరతమాత విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి,సొసైటీ సభ ప్రాంగణంలో దీపారాధన,పూజ సభ వేదికను నిర్వహించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.నవ కార్మిక ప్రగతి సొసైటీ 11వ వార్షిక నివేదిక సభ కార్యక్రమాలు, సభ్యుల సలహాలు వాటిపై చర్చా కార్యక్రమము నిర్వహించి,నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. పొదుపు సంఘంలో సభ్యుల సభ్యత్వం,పొదుపులు,రికరింగ్ పథకము,అప్పులు,ప్రత్యేక అప్పులు,వడ్డీలు,ఆలస్య రుసుములు,విపత్ సహాయ నిధి, పెన్షన్ నిధి, మరణ ఉచిత సహాయము,నవ కల్యాణ పథకములపై సలహా సూచనలు తీసుకున్నారు. సంఘ బీమా పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమంలో మరణించిన సభ్యులకు భీమా అందజేయడం జరిగిందన్నారు. విపత్ సహాయ నిధి లో 1 లక్ష 20 వేలు కేటాయించడం జరిగిందన్నారు.65 సంవత్సరాలు దాటిన ప్రతి సభ్యుడు,సభ్యురాల్లకు అప్పు పూర్తిగా చెల్లించి పెన్షన్ పథకము అందిస్తున్నామన్నారు.సంఘం సభ్యులుగా ఉండి మరణించిన సభ్యులకు సంఘం తరపున దహన క్రియల నిమిత్తం మరణ ఉచిత సహాయం ఇవ్వడం జరుగుతుందన్నారు.కల్యాణ పథకంలో భాగంగా సంఘ సభ్యులకు 1,516 రూపాయలు వివాహ కానుకగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నవ కార్మిక వ్యవస్థాపక అధ్యక్షులు నవపేట్ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు ఇక్కే సత్తెమ్మ,ముఖ్య సలహాదారులు రాహుళ గళ్ళ యాదగిరి,ప్రధాన కార్యదర్శి చనమోని నరసింహ యాదవ్,కోశాధికారి భాస శంకర్, సహాయ కార్యదర్శి కావలి మహేష్,పాలకవర్గ సభ్యులు వి సునీల్ కుమార్, రంగం మహేష్,జోగు స్వరూప, అకౌంటెంట్ కె శ్రీకాంత్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులందరికి తోడ్పాటునిచ్చి ప్రోత్సహిస్తాం

**★కొల్కులపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి కోరారు. మట్టిలో మాణిక్యాల్లాంటి గ్రామీణ క్రీడాకారులందరికి తోడ్పాటునిచ్చి ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లిలో ఈనెల 8న ప్రారంభమైన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రీమియర్ లీగ్‌లో కొల్కులపల్లి సన్‌రైజర్స్, నైట్ రైడర్స్, సూపర్‌కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు పాల్గొనగా ఫైనల్‌లో కొల్కులపల్లి సన్‌రైజర్స్ ప్రథమస్థానంలో , సూపర్‌కింగ్స్ జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ప్రథమస్థానంలో నిలిచిన కొల్కులపల్లి సన్‌రైజర్స్ జట్టుకు మొదటి బహుమతి కింద 11వేల 111 రూపాయల నగదు బహుమతిని సమకూర్చి అందజేశారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ నాయకులు భట్టు ధర్మారెడ్డి ద్వితీయ బహుమతి నిమత్తం 6వేల666 రూపాయలను సమకూర్చగా ఇట్టి నగదుబహుమతిని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ ద్వితీయస్థానంలో నిలిచిన సూపర్‌కింగ్స్ జట్టుకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల ఉదాసీనత మూలంగా గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ ఉండి కూడ తగిన గుర్తింపుకు నోచుకోలేదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతి, క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుందన్నారు.గెలుపోటములు క్రీడాపోటీలలో సర్వసాధారణమని, గెలిచినవారు ఆనందంతో, ఓడినవారు నిరాశకు గురై ఆగిపోకుండ మరింత పట్టుదలతో సాధనచేసి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగల దుర్గాప్రసాద్ యాదవ్, ఆయా జట్ల కెప్టెన్లు పోలే మహేష్, కాటిక శివ, అకిటి సంతోష్, మల్లోజు అక్షయ్, పుప్పల గిరి, రెడ్డమోని మల్లేష్, వేణు, ప్రసాద్, రవి, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల కోలాహలం మధ్య జడ్‌పిటిసి జన్మదిన వేడుకలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూన్ 09): మాడ్గుల మండల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లెటి జంగమ్మయాదయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డిలు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైద్రాబాద్‌లోని జడ్‌పిటిసి నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకొని జి.పి.ఆర్, సంధ్యరెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపినట్లు అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జంగమ్మయాదయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్‌రెడ్డిలు వివరించారు. జి.పి.ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కాస సత్యనారాయణ, కాస వెంకటేష్, కలకొండ ఎల్.ఎన్.రెడ్డి, మైబు, వెంకటేష్ ప్రజాదర్బార్ మండల పాత్రికేయులు వనం చంద్రమౌళి తదితరులున్నట్లు వారు వెల్లడించారు.

# రామోజీరావు మృతి తీరని లోటు

- **చేవెళ్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బి.గోపాల్**
- **రామోజీరావుకు నివాళులర్పించిన చేవెళ్ల ప్రెస్‌క్లబ్ సభ్యులు**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 9) ఃఈనాడు గ్రూప్ అధినేత రామోజీరావు మృతి పట్ల చేవెళ్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ.... రామోజీరావు లేని లోటు దేశానికి, పత్రికారంగానికి తీరనిలోటన్నారు. రామోజీరావు జీవించినంతకాలం నిబద్ధత, విలువలతో జీవించారన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం రాజీలేని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. రామోజీరావు వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని, పత్రిక రంగానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్‌చారి, బ్యాగరి గోపాల్, రాకేష్, రాజశేఖర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు వెంకటేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిభిరం ఏర్పాటు చేసిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్(జూన్ 09): తలసీమియా భారీన పడే చిన్నారులకు తమ వంతుగా అండగా ఉంటామని జనసేన పార్టీ నాయకుడు మనీష్‌గౌడ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 2 లో గల బాలాజీ ఆసుపత్రిలో మనీష్ గౌడ్ మిత్ర బృందం కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభం శుభం తెలియని చిన్నారులకు భయంకరమైన మహమ్మారి తలసీమియా భారీన పడడం చాలా బాధాకరమని అన్నారు. అలాంటి చిన్నారులకు తమ వంతు కర్తవ్యంగా తమ మిత్ర బృందంతో కలిసి రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రాబోయే కాలంలో జనసేన పార్టీ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా మనీష్‌గౌడ్, అతని మిత్ర బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ ,రాజ్ కుమార్, విజయ్, చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత



కందుకూరు, మేజర్ న్యూస్ ( జూన్ 09): ఆనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు.కందుకూరు మండలం ధన్నారం గ్రామానికి చెందిన మంద శేఖర్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నేదునూర్ ఉన్నత పాశాలలో చదువుకున్న తన పదవ తరగతి ( 1997-980) బ్యాచ్ విద్యార్థులు ఆదివారం శేఖర్ కుటుబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈసందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. చిన్న వయసులో మిత్రుని కోల్పోవడం చాలా బాధకరమన్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పదవ తరగతి బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**● వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి ● ప్రత్యేక అధికారి,తహసీల్దార్ మురళీధర్**

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(జూన్09): వానాకా లంలో సీజనల్ వ్యాధులతో ప్రజలకు ము ప్పు ఉందని అధికారులు, వైద్య సిబ్బంది సీజన్ వ్యాధుల అడ్డుకట్టకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి, తహసీల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వర్షాకాలంలో పిడుగు పాటుతో జరిగే తీవ్ర పరిణామాలపై ముఖ్య ంగా మూగజీవాలు,పశువులు చెట్ల కింద కట్టి వేయకుండా సురక్షిత ప్రాంతంలో ఉంచుకోవాలని ప్రజలకు తెలియ పరిచారు. ముఖ్యంగా ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని



అందుకు అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది గ్రామాల్లో మలేరియా, చికెన్ గున్యా,డెంగ్యూ దోమలతో వచ్చే రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైనందున సీజన్ మారడంతో ప్రజలకు జ్వరాలు రావడంతో పాటు డెంగ్యూ,మలేరియా చికెన్ గున్యాలాంటి వ్యాధులు ప్రబలకుండా అధికార యంత్రాంగం కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**నియోజకవర్గ కన్వీనర్ వడ్ల నందు**

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 09): తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్ల నందు అన్నారు.ఆరు గ్యారెంటీ లు అమలయ్యేంతవరకూ ప్రజల తరఫున పోరాడుతామన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూగెలుపు స్ఫూర్తితో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పిటిసి,సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలన్నిటినీ కైవసం చేసుకుంటామన్నారు. దశాబ్దాలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ పార్టీ అధికారంలో లేకున్నా బిజెపి జెండా మోసిన సీనియర్ నాయకుల కల ఈనాటికి సహకారమైందని వారితో మమేకమై వారి సలహాలు సూచనలతో పార్టీని పటిష్ట పరుస్తూ ప్రతి ఎన్నికల్లో మా సత్తా చాటుతూ మరెన్నో విజయాలు సాధిస్తామన్నారు. భారత ప్రధాని 3.0 నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ శాంతి భద్రతలు వర్ధిల్లుతూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతామని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వడ్ల నందు

అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలం నుండి మెజార్టీ సాధించినందుకు స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పాండు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మండల అధ్యక్షుడు రమేష్,అంజయ్య, మండల ఇన్చార్జి వివేకానంద రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, బాబయ్య, యాదగిరి ,పరమేష్, వెంకటయ్య, సాయి గౌడ్, మహేష్, రాఘవేందర్ గౌడ్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే 'ఎస్‌టీయు' ధ్యేయం

**వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్**

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 9): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీయు నిరంతరం పోరాడుతుందని సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కొడంగల్‌లో సంఘం నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై గతంలో ఎన్నో జీవోలు తెచ్చిన ఘనత ఎస్‌టీయుకే దక్కుతుందన్నారు. ఇక ముందు కూడా సమస్యల సాధన కోసం నిర్విరామంగా పని చేస్తుందన్నారు. ప్రతీ పాఠశాలలో పాఠశాలల ప్రారంభం నాటికి స్కావెంజర్‌ల నియామకం, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. పీఆర్సీ నివేదికను అమలు చేయాలని, అన్నీ రకాల పెండింగ్ బిల్లులను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

బదిలీలను చేపడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎంటిఎస్‌ను ప్రకటించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో అందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.షఫీ, రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యుడు పవన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్, ఆశప్ప, గోపాల్, కణచారి, లక్ష్మీనారాయణ, అంజిలయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తమ భూమిపై చైర్మన్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి - పోలగోని రాజేందర్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 09) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ ఓపెన్ స్పేస్ వివాదంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని పోలగోని రాజేందర్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం నాయకులు వినయ్, శ్రీకాంత్ రెడ్డి, పోలగోని శ్రీకాంత్‌లతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యంనంపేట్ పరిధిలోని సర్వే నంబర్ 138/1లో 2.27 గుంటల భూమిని 2020లో సయ్యద్ ముజఫర్ సుల్తానా నుంచి రిజిస్ట్రేషన్ నంబర్ 3803/2020తో కొనుగోలు చేశామని తెలిపారు. తదనంతరం కొవిడ్ రావడంతో ఇట్టి భూమిని స్వాదీనం చేసుకోలేక పోయామని, ఇట్టి భూమిలో మున్సిపాలిటీ వారు చెత్త వేసి డంపింగ్ యార్డుగా మారాచరని పేర్కొన్నారు. ఇట్టి స్థలం మాది దీనిలోనుండి చెత్త తొలిగించండి అని చైర్మన్ సంప్రదిస్తే 2 కోట్లు ఇవ్వాలని లేదా షేర్ ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆరోపించారు. అంతే కాకుండా తమ భూమి చుట్ట మున్సిపాలిటీ నిధులతో ఫెన్సింగ్ వేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. మా భూమి వివాదంలో రాజీ కుదర్చడానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు కాశయ్య 50లక్షలు డిమాండ్ చేయగా శ్రీశైలం 200 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారని



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్ గౌడ్.

ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాతనే మా భూమిని మేము స్వాదీనం చేసుకున్నామని, చైర్మన్ ఉద్దేశ పూర్వకంగ తమపై తప్పుడు కేసులు పెట్టించారని, అంతే కాకుండా తనను అరెస్టుచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయ బద్ధంగా తనకు అన్ని హక్కులు ఉన్నాయని, దీనిపై న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.

# గ్రూప్-1 పరీక్ష రాసి వెళ్తూ రోడ్డు ప్రమాదం

**ప్రమాదంలో అభ్యర్థి, పంచాయతీ కార్యదర్శి సుమిత్రా బాయి మృతి**

ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 09): గొడుగు గాలి ఓ గిరిజన మహిళ పంచాయతీ కార్యదర్శి ప్రాణాన్ని బలి తీసుకుంది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాసి తిరిగి వెళ్తున్న అభ్యర్థి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో యాలాల మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి పంచాయతీ సెక్రటరీగా విధులు



నిర్వహిస్తున్న బొంరాస్ పేట్ మండలానికి చెందిన వర్త్య సుమిత్ర బాయి(32) బర్త నెహ్రూ నాయక్, వికారాబాద్ జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష రాసి తిరిగి తాండూర్ కు ఆమె భర్త తో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గాలి బలంగా వీయడంతో గొడుగుతో పాటు సుమిత్రాబాయి బైకుపై నుంచి కిందపడిపోయింది. ఈ క్రమంలో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఆమెను తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జిల్లా ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బందువులు,ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**ప్రతి సోమవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజావాణి కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి**



3 వ డివిజన్ పరిధిలోని రోడ్డు మరమత్తు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 09): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి పునః ప్రారంభం కానుందని పీర్జాదిగూడ కార్పొరేషన్ 3 వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం డివిజన్ పరిధిలోని 50 ఫీట్ ప్రధాన రోడ్డు లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురవకుండా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం దృష్ట్యా ప్రతి సోమవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ఆర్జీల ద్వారా అధికారులకు అందజేసే సదా అవకాశాన్ని ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని,ఈ అవకాశాన్ని పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి



పరీక్షకు హాజరైన విద్యార్థులతో నిర్వాహకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 9): నేటి సమాజంలో విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని స్థానిక వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకుడు వీ.భీమరాజ్ అన్నారు. కంప్యూటర్ విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. వేసవిలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం క్రిష్ణవేణి పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. పీజీడీసీఏ, డీసీఏ కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు పరీక్షకు హాజరై రాశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష నిర్వాహకులు ప్రభాకర్, మాసాని వెంకటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం
10 జూన్ 2024

# యువత క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకరావాలి

## ★తాజా మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 09): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని తాజా మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్ ముదిరాజ్ అన్నారు. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో డీపీఎల్ క్రికెట్ లీగ్ సీజన్ 4 ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ సర్పంచ్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదరబావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు 15 వేల నగదు బహుమతి మాజీ సర్పంచ్ బాలమణి అశోక్ అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు మాజీ ఉపసర్పంచ్ టేకుమల్ల మంగాదేవి బాల్‌రాజ్ అందించారు. టోర్నమెంట్ నిర్వహణకు ఎంపీటీసీ తాండ్ర ఇందిరదేవేందర్, రాజు శర్మ, జమ్ముల ప్రదీప్‌రెడ్డిలు తలా 5 వేల నగదును అందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవస్ వేద అకేసీమి ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో నూతనంగా కేశవస్ వేద అకేసిమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ పాల్గొని ఆమె ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో నూతన కేశవస్ వేద అకేసిమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గట్టు బాలకృష్ణ, అమృత నాయుడు, కుమార్, ఇనిస్టిట్యూట్ చైర్మన్ వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, రేణు రావు, వెంకటేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేత ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూన్ 09): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన పి. శ్రీనివాస్‌గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ నాయకులు పాలకూర్ల రాజుగౌడ్ ఆదివారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో ఎంపిటిసి పాలకూర్ల నారమ్మబాల్‌రాజ్‌గౌడ్, గౌడ సంఘం గ్రామాధ్యక్షులు శంకర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వెంకటయ్యగౌడ్, గౌడసంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులున్నారు.

# కలకొండలో ఘనంగా జయశంకర్ బడిబాట



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కలకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో సమకూరే పాఠ్యపుస్తకాలు, దుస్తులతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్నభోజనం తదితర వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల్లో అర్హులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే ఉన్నతమైన స్థాయిల్లో రాణిస్తున్నట్లు అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయబృందం రాజశేఖర్‌రెడ్డి, కాటమయ్య, కృష్ణమోహన్, ఎం. రమేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించిన సీత ప్రనూష

## ★టీ ఎస్ పి ఎ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మారాజ్ సీత ప్రనూష ను అభినందించారు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించిన సీత ప్రనుష ను అభినందించి ఘనంగా సత్కరించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ శ్రీనిలయ కాలనీ చెందిన సంతోషి కృష్ణ మాదిగ దంపతుల కుమార్తె సీతా ప్రనూష నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించింది. సీతా ప్రనూష ను ఈ సందర్భంగా టిఎస్పిఎ తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఆశీర్వదించి మనస్ఫూర్తిగా అభినందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని సీతా ప్రనూష ను కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు బాలకృష్ణ, శ్రీ నిలయ కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్, రాజేశ్వరరావు, సూర్య తేజ నాయుడు, రవీందర్ నాయుడు, పాల్గొన్నారు.

# భవిష్యత్తు తెలంగాణ బీజేపీదే

## - కేంద్ర మంత్రిని కలిసిన శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 09) : భవిష్యత్తు తెలంగాణ బీజేపీదేనని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు తీసుకోవడంతో శ్రీవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మాట్లాడారు. దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఆదరించి పట్టం కట్టడం శుభ పరిణామమన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర మంత్రివర్గంలోకి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను తీసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. మన ప్రాంత ప్రగతికోసం ఇద్దరు మంత్రులు శక్తివంచన లేకుండా కృషి చేస్తారనే నమ్మకం ఉందని, మంత్రివర్గంలోకి తీసుకున్న బీజేపీ అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కాశగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మదార్ కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ ఓబిసిసెల్ అధ్యక్షులు నారకట్ల వెంకటయ్యయాదవ్‌లు స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వరుడిని ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాజమోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరగోని సత్యంయాదవ్, జెల్ల యాదయ్యగౌడ్, జెల్ల కొండల్‌గౌడ్, ఎస్.కె.సైదులు, గజ్జె లక్ష్మయ్య, సిరగోని వెంకటయ్య, పగడిపాల శివ, యువజన కాంగ్రెస్ బ్రాహ్మణపల్లి గ్రామకమిటి అధ్యక్షులు రాజమోని ఆంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారికి విశ్వ సేవారత్న అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారికి విశ్వ సేవా రత్న అవార్డు అందజేశారు. నారాయణగూడ జన సేన హాల్లో జరిగిన విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ ప్రజ్ఞ విశిష్టతలకు ప్రతిష్టాత్మక పురస్కారం మహోత్సవంలో భాగంగా మీర్పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ బ్రహ్మశ్రీ పసునూరి బిక్షపతి చారి కీ విశ్వ సేవారత్న అవార్డు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి చేతుల మీదగా ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పులికల్ల శ్రీనివాసచారి, శివానంద చారి, పెద్దపల్లి బ్రహ్మచారి, యాదగిరి చారి, అంతోజు దయానంద చారి, పడకండి వెంకటాచారి, భాస్కర్ చారి, చందు, అనిల్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# చింతుల్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం

## - వేదిక :హైదరాబాదులో కర్మన్ ఘాట్ , చిందం హొటల్



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 09): మండల పరిధిలో చిం తుల్ల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల 1993 – 94 పదవ తరగతి చదివిన విద్యార్థులు హైదరాబాదులో కర్మన్ గ ట్ ,చిందుర హొటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.... తన చిన్నతనములో చదివిన విద్యార్థు లు విద్యాబుద్ధులు, మంచి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు నేర్పిన చదివే ఈరోజు ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో స్థిరపడి, గౌరవప్రదమైన జీవన విధానంలో కొనసాగుతున్నామని తన ప్రసంగంలో విద్యార్థులు మాట్లాడారు. ప్రేమగా, ఆప్యాయతలు ఒకరినొకరు పలకరించుకున్నారు. తరగతి గదిలో తన చిన్న నాటి. చిలిపి శ్రేష్టలను యాది చేసుకొని నవ్వుతూ మాట్లాడుకున్నారు. ఒకే వేదికలో అందరు కలుసుకోవడం ఆనందోత్సవంలో వారు మునిగిపోయారు. తమ అమూల్యమైన సమయాన్ని కొద్ది గంటలపాటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో అంకనీ ఈశ్వర్. డి వెంకటేశ్వర్లు. వై ఆంజనేయులు, ఎస్ రాజేష్, ఏ రాజిరెడ్డి, వెంకటేష్, యశోద, ప్రతిభ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు

## రామోజీ రావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన గద్దె విజయ్‌నేత, దేశం నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅలుపెరుగని పోరాట యోధుడు, నిరంతర కృషీ వ లుడు రామోజీరావు కాలధర్మ చెందారన్న వార్త చాలా దిగ్భ్రాంతి కలిగించిందని, ఎంతో కష్టపడి ఎదిగిన జీవితాన్ని మర్చిపోకుండా ఉన్నత స్థాయికిచేరిన తరువాత ఎంతో మంది సామాన్యులకు అండదండలు అందించిన మహానీయుడు రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత అన్నారు. వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి గద్దె విజయ్‌నేత పాల్గొని రామోజీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు రామోజీరావు అన్నారు. ఆయన ఒక మహోన్నతమైన వ్యక్తి అని, తెలుగు జర్నలిజానికి గురువు అని, ఈనాడు పత్రికను స్థాపించి ఎంతో మంది తెలుగు పాఠకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. రామోజీ ఫిలిం సిటీ నిర్మాణం దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మహోన్నత స్టూడియోగా పేరుగాంచిందని గుర్తు చేశారు. పత్రికా రంగంలో కానీ, స్టూడియో ద్వారా గాని వేల మందికి ఉపాధి కల్పించి, విద్యా సంస్థలకు, ప్రజా సంఘాలకు అనేక రకాలు ఆర్థిక సహకారం అందించిన గొప్ప దాత ప్రజల మధ్య లేక పోవడం తెలుగు ప్రజలకు తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆకాంక్షింకారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్పెంటర్ శ్రీను, హజరత్‌నాయుడు, ఫణిరెడ్డి, ఎస్. చంద్ర, ఎస్. వీరబ్రధ్ర, ఏడుకొండలు, ఏసుబాబు, చిలుకల పూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రకు స్పందనతోనే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి భారీ విజయం-కె.వెంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రవల్లనే,ఈసారి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికంగా సీట్లను సాధించిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు,చార్మినార్ నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జీ కె. వేంకటేశ్ పేర్కొన్నారు. కోఠివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ భారత్ జోడో యాత్రవల్ల కోట్లాది మంది సామాన్యుల సాధక బాధలను స్వయంగా రాహుల్‌గాంధీ అడిగితెలుసుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 8సీట్లను సాధించిందని,అందుకు సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. గతంలో మూడు సీట్లు ఉన్న కాంగ్రెస్‌పార్టీ నేడు రేవంత్‌రెడ్డి సారధ్యంలో 8సీట్లను కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెల్లుబీకిందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాకుండా ఉండేందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిన్న పార్టీలను ఏన్డీయే కూటమిలోకి బలవంతంగా చేర్చుకుని ప్రధానిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు.

# ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థల హామీని వెంటనే ప్రారంభించాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన 250 గజాల ఇంటి స్థల హామీని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడారు... ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీల్లో భాగంగా ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరారు. ఎఫ్ ఐ ఆర్ కేసులతో సంబంధం లేకుండా నిజమైన ఉద్యమకారులందరికి ఇంటి స్థల హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యమకారుల గుర్తింపుకు పటిష్ట కమిటీని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా గుర్తించిన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఉచిత బస్సు పాస్, ఆరోగ్య కార్డు ,వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు ప్రత్యేక కోటా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కన్వీనర్లు గుండేటి ఐలయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, లాలయ్య , బల్మనరెడ్డి, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ,కోశాధికారి జంగా సుదర్శన్ ,ఉపాధ్యక్షులు కొంతం వీరస్వామి, నరేందర్ గౌడ్, ఇంద్ర కుమార్, దయానంద్ ,సందీప్ ,సురేందర్ రెడ్డి ,శ్యామల, ప్రభాకర్, వి.శోదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ 2024 ఫలితాల్లో సత్తా చాటిన ఫిట్జీ విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జేఈఈ అడ్వాన్స్‌డ్%-% 2024 ఫలితాల్లో ఫిట్జీ హైదరాబాద్ విద్యార్థులు సత్తా చాటారు. జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను లక్డీకాపూల్‌లోని అడోబ్ హెూటల్ లో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ రామన్ ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో వందలోపు నాలుగు ర్యాంకులు సాధించామని అన్నారు. గంగా శ్రేయస్ 13వ ర్యాంకు, ప్రణీత్ సింగ్ భాటియా 32వ ర్యాంకు, హర్షిని పోసిన 72వ ర్యాంకు, శ్రీయశస్ మోహన్ కల్లూరి 92వ ర్యాంకు సాధించినట్లు తెలిపారరు. అదే విధంగా జాతీయ స్థాయిలో 200 లోపు ఏడుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు ఆయన వెల్లడించచారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# భావితరాల భవిష్యత్తు కోసం మోదీ సేవలు దేశానికి అవసరం

### -బిజెపి కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణస్వీకార మహెూత్సవ సందర్భంగా హస్తినకు చేరుకున్న కార్పొరేటర్లు. అంతకుముందుఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న తెలంగాణ పార్లమెంట్ సభ్యులను చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి కొప్పుల నరసింహారెడ్డి, లచ్చి రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, కొంతం దీపిక, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డిలు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులుజి.కిషన్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లను వారి నివాసంలో కలిసి శాలువతో సత్కరించి వారికి శుభాభివందనాలు తెలియజేసారు. అనంతరం ఢిల్లీలో జరుగుతున్న ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లారు.

## పిల్లలే భావితరానికి కళలను అందించే వారధులు ః డా.ఎంకే రాము



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃశ్రీమహతి అకాడమీ,తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్(పద్మావెంకటేశ్ వ్యవస్థాపకలు) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక సంబరాలు, సరాగాలు శీర్షికన ఈవేడుకలు జరిగాయి.రసమయి అధినేత డా.ఎంకేరాము, సీపీఐ నేత చాడా వెంకటరెడ్డి ,అంజనీ,గోపీబోయ ,సురేశ్ అతిథులుగా పాల్గొన్నారు. హైదరాబాద్ నగరం కళలకు పుట్టినిల్లు అని చాడా వెంకటరెడ్డి పేర్కొన్నారు. బాలలకు కళల పట్ల అభిరుచి భవిష్యత్తులో గొప్ప కీర్తిని అందుకునేలా చేస్తాయన్నారు.సినీదర్శకుడు రేలంగి నర్సింహ్మారావును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. హాస్యంపండించిన సంస్కారపూరిత సినిమాలు తీసిన రేలంగిని కీర్తించారు. ఈ కార్యక్రమంలో సచ్చిదానంద కళాపీఠం అధ్యక్షులు రత్నాకరశర్మకు, ఈనాడు అధినేత రామోజిరావుకు ఘననివాళులు అర్పించారు. నృత్యగురువు ఎస్పీభారతి సభను సమన్వయం చేసారు. పిల్లలంటే తనకు చాలా ఇష్టమని డా.ఎంకేరాము అన్నారు. అందుకు సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు బాలభవన్‌కు డైరెక్టర్ అయ్యేఅవకాశం వచ్చిందన్నారు. రత్నాకరశర్మ లేని లోటు తీర్చలేనిదని మనసు మూగబోయిందన్నారు. శర్మకు ఘననివాళులు అర్పించారు. నిర్వాహకుడు వెంకటేశ్‌ను ఆయన అభినందించారు. రాజేశ్వరి శ్రీధర్, రాధాశేఖర్, సౌందర్య- నృత్యగురువులు,కళ్యాణీ- హేమలత(వీణావాద్యం),శర్యాక్షిలను సత్కరించారు.

# జైగురుదత్త రత్నాకరశర్మకు ఘననివాళి...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రత్నాకరశర్మ చిరస్మరణీయులు అని రసమయి అధినేత డా.ఎంకే రాము అన్నారు. డా.ఎంకే రాము , పద్మావెంకట్, ప్రభు,అభీఖ్య పురుషోత్తం(కల్చర్‌సెంటర్),పద్మజ,దీప(సింగపూర్),హరిణి, శ్రీనివాస్‌రెడ్డి మయూరి,సుమన్,అనిత, రేణుకాప్రభాకర్ తదితరులు శ్రీసచ్చిదానంద కళాపీఠం వ్యవస్థాపకులు ,జర్నలిస్టు రత్నాకర శర్మ కు ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కళాభారతి కల్చరల్ సెంటర్‌లో శర్మకు నివాళి కార్యక్రమం నిర్వహించారు. శిష్యబృందం, గురువులు భక్తిగీతాలను ఆలపించారు. మణుల్లాంటి పిల్లలను వెలికితీసిన మహానుభావుడు రత్నాకరుడని వక్తలు కీర్తించారు. ,గురువులు, బాలలను కలిపి సచ్చిదానంద కళాపీఠంను ఏర్పాటుచేసిన ధన్యజీవి అని సచ్చిదానంద కళాపీఠంను కొనసాగించాలని నిర్ణయించారు. అందరి వాడు రత్నాకర శర్మ అని శిష్యబృందం ఘననివాళులు అర్పించారు.వేలమంది విద్యార్థులను బాలసచ్చిదానం ద్వారా కళాకారులుగా తీర్చిదిద్దారని వక్తలు పేర్కొన్నారు. పేరెంట్స్‌తో అనుబంధం , మానసిక ధైర్యం,ప్రోత్సాహం ఇచ్చారు. ఎందరో పైకి వచ్చారు. బాలల కోసం ఓ విభాగం కళాపీఠం ను ఏర్పాటు చేయడం గొప్పవిషయమన్నారు.కళ ఉన్నంత వరకు గురువు మనలోనే ఉంటాడు.

రేణుకాప్రభాకర్ అన్నారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో రత్నాకర శర్మ చేసిన కళాసేవను డా.ఎంకే రాము కొనియాడారు,. రత్నాకరశర్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. శర్మ చిత్రపాటానికి పూలు సమర్పించి,దండలు వేసి ఘననివాళులు అర్పించారు.

# సిఎం రేవంత్ సొంత జిల్లాలో
# విచ్చలవిడిగా భూ కబ్జాలు

● తాండూరులో పది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అమ్మడానికి కొందరి స్కెచ్.....
● అధికార పార్టీ నేతల వాటాలు,అండదండలతో మాయమవుతున్న ప్రభుత్వ భూములు ● తాండూరులో బీహార్ రాష్ట్ర కల్చర్ షురూ ● అంతులేని అక్రమాలు జరుగుతున్న నోరుమెదపని కొందరు దద్దమ్మ నేతలు
● ప్రభుత్వ పెద్దలపై దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు

తాండూరు, మేజర్‌న్యూస్(జూన్ 09):వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో ప్రతినిత్యం ఎదో ఒక చోట అతి విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.ఇన్ని జరుగుతున్న అక్రమాలను నియంత్రించడం కోసం ఎవరు పట్టించుకున్న పాపాన పోవడంలేదు.భూ కబ్జాలకు పాల్పడుతున్న వారికి అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు మద్దతు ఇస్తూ తమ వాటాలు తాము తీసుకోవడం,ఇతర నేతలు కూడా కొందరు అందినంత మేరకు మ్యామ్యాలు తీసుకోవడంతో భూ కబ్జా మాఫియాలు రెచ్చి పోతున్నారు.కొన్ని వాటిలో అధికారులు అక్రమాలకు సంకెళ్లు వేస్తుండగా బడా నేతలు జోక్యం చేసుకోవడం,ఉన్నతాధికారులతో ఒత్తిడ్లు తేవడంతో కింది స్థాయి అధికారులు కూడా కొందరు ఇక్కడ తాము పర్మనెంట్ గా ఉండేది లేదు పోయేది లేదు అనుకోని మ్యామ్యాలకు లొంగడంతో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండాపోతుంది.తాండూరు ప్రాంతంలో కొన్ని నెలల నుండి బీహార్ రాష్ట్ర కల్చర్ కనిపిస్తుందని చెప్పవచ్చు.హద్దుపద్దు లేకుండా ల్యాండ్ మాఫియా,ఇసుక మాఫియా,స్టోన్ మాఫియా,తదితర అక్రమ వ్యాపారాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.దింతో ప్రభుత్వ పెద్దలపై పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో ఇలాంటి కల్చర్ లేదని,ఇప్పుడేమిటి పెచ్చు పెరిగిపోతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఇందులో భాగంగానే తాండూరు పట్టణంలోని నడి బొడ్డున ఉన్న విజయ విద్యాలయ హై స్కూల్ కు ఆనుకోని ఉన్న సర్వే నెంబర్ 111 లో గలా ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారు.ప్రభుత్వ భూమి అని తెలినప్పటికిని భూమిని మొత్తం చదను చేసి చుట్టూ పెన్సినీగ్ చేశారు.ఈ భూమి విలువ దాదాపుగా పది కోట్ల రూపాయల మేరకు ఉంటుంది. గతంలో అంటే కొన్నేళ్ల క్రితం కొందరు ప్రబుద్ధులు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించారు.దీంతో కొందరు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి కోర్టును ఆశ్రయించారు. కోర్టు అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని హై కోర్టు


కబ్జాకు గురైన ప్రాంతం.

పర్మనెంట్ స్టే ఇచ్చింది.రెవిన్యూ అధికారులు కూడా ఇది ప్రభుత్వ భూమి అని కోర్టుకు నివేదిక సమర్పించి ఇది ప్రభుత్వ భూమి అని తేల్చి చెప్పారు.ఐతే ఇటీవలనే కొందరు ఫేక్ డాకుమెంట్స్ సృష్టించి ఈ భూమి తమదే అంటూ పెన్సింగ్ చేశారు.దీంతో ఇక్కడ పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది.ఇది ప్రభుత్వ భూమి అని కోర్టు తోపాటు రెవిన్యూ అధికారులు కూడా తేల్చి చెప్పిన కబ్జాకు పాల్పడడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.కొందరు ఈ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్మడానికి స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందుకుగాను అధికార పార్టీకి చెందిన ఒక బడా నేత తమ వాటా తాము తీసుకొని మద్దత్తు ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అటు వైపు కన్నెత్తి చూడవద్దని రెవెన్యూ అధికారులకు కూడా అల్టిమేటం ఇచ్చినట్లు ఒక అధికారి పేర్కొన్నారు.ఇక్కడ ఇంత జరుగుతున్నా అధికార పార్టీకి చెందిన నేతల తోపాటు ఇతర పార్టీలకు చెందిన నేతలు, కౌన్సిలర్లు ఎందుకు ముందుకు రావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. చిన్నచిన్న వాటికి ముందుకు వచ్చి ఫోటోల కోసం ఫోజులు ఇచ్చే నేతలు ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న నోరు మెదపక పోవడంతో ఆంతర్యం ఏమిటని పలువురు అంటున్నారు.ఏదేమైనా ప్రశాంతంగా ఉండే తాండూరు ప్రాంతంలో ఇలాంటి భూ కబ్జాలకు,అవినీతి అక్రమాలకు తావు ఇవ్వకూడదని పలువురు మేధావి వర్గాలు పేర్కొంటున్నారు. ఇదిలావుండగా హైదరాబాద్ రోడ్డు మార్గంలో కూడా రెండు ఎకరాల అసైన్డ్ భూమిని ఆక్రమించి నిర్మాణాలు కూడా చేపట్టారు.కొడంగల్ రోడ్డు మార్గంలో రైల్వే బ్రిడ్జి కింద కూడా పాత కుంటల్ కొందరు అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి యథేచ్ఛగా నిర్మాణాలు చెప్పట్టారు.ఇలాంటివి చెప్పుకుంటూ పోతే తాండూరులో అంతులేనన్ని ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే భూ కబ్జాలు పెచ్చు పెరిగిపోవడం అధికార యంత్రాంగం వైఫల్యం చెందడం అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో ప్రభుత్వానికి చెడు పేరు వస్తుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేలుకొని తక్షణ చర్యలు చెప్పట్టలని పలువురు కోరుతున్నారు.

# జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

● పరీక్షకు 70.21 శాతం మంది హాజరు
● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా ప్రశాంతంగా జరిగింది. ప్రిలిమినరీ పరీక్షకు 70.21శాతం మంది హాజరయ్యారు. జిల్లాలోని కూకట్ పల్లి ఎంఎన్ఆర్ డిగ్రీ అండ్ పీజీ ,ప్రతిభ కాలేజీలలో,మార్టిన్ హైస్కూల్ బాల నగర్ లో కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు.అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించిన ఇన్విజిలేటర్లను పిలిపించి, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏఎన్ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు.అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరూ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 70.21 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 69,727


పరీక్షా నిర్వహణ పై వివరాలను అడిగి తెలుసు కుంటున్న కలెక్టర్ గౌతం

మంది అభ్యర్థులకు గాను 48,962 మంది పరీక్ష రాయగా, 20,765 మంది గైర్హాజరయ్యారని వివరించారు.ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ ఎస్కార్ట్ నడుమ తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఈ ప్రక్రియను అదనపు విజయేందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు.అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లాలోని ఒమేగా డిగ్రీ,మేఘా ఉమెన్స్ డిగ్రీ, జూనియర్ కాలేజీ,స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ, శ్రీ మేధా డిగ్రీ, ఆరోరా పీజీ కాలేజీలలో నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సైతం తనిఖీ చేశారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుం డా ప్రశాంత వాతావరణం లో, సజావుగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు ముగిశాయి. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.




## తాటిపై నుండి పడి గీతాకార్మికుడి మృతి

● సంఘటనాస్థలానికి చేరుకొని పోలీసు,ఎక్సైజ్ అధికారులతో మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ శివారులో కల్లుగీతకు వెళ్ళి ప్రమాదవశాత్తు తాటిపై నుండి కిందపడి గీతాకార్మికుడు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఉడుతల వెంకటయ్యగౌడ్ అనే గీతాకార్మికుడు రోజుమాదిరిగానే గ్రామశివారులో కల్లుగీతకు వెళ్ళగా ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వెంకటయ్యగౌడ్ మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వెంటనే విషయాన్ని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్‌లకు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. మృతుడికి భార్య పార్వతమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.గీతాకార్మికుడు ఉడుతల వెంకటయ్యగౌడ్ మృతి దురదృష్టకరమని, ఆయన కుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మృతుడి కుటుంబీకులకు భరోసాకల్పించారు. వెంకటయ్య గౌడ్ మృతివార్త తెలుసుకుని సంఘటనాస్థలానికి చేరుకున్నవారిలో బికెఆర్ వెంట యూత్ కాంగ్రెస్ కొల్కులపల్లి గ్రామాధ్యక్షులు మొగుతాల దేవేందర్‌గౌడ్, నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

### వట్టినాగులపల్లి లోనీ గౌని చెరువులో
## మట్టి పోయడాన్ని ఆపాలి

: కాంగ్రెస్ నాయకుడు అరుణ్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్(జూన్ 09): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలోని గమని చెరువును రోజురోజుకు మట్టిని నింపుతూ కబ్జాకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరుణ్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం చెరువులో మట్టిని పోస్తుండడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు గౌని చెరువు కుచించుకుపోతుందని ఆయన అన్నారు. అయినా మండల రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులకు అవగాహన ఉన్నప్పటికీ మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గౌనీ చెరువులో కాపాడాలని ఆయన కోరారు.

## సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా...



బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): 26వ డివిజన్లోని పలు కాలనీలో సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తానని కార్పొరేషన్ మేయర్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ న్యూ తిరుమల నగర్ హనుమాన్ నగర్ కాలనీవాసుల తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి నివాసానికి విచ్చేసి కాలనీలోని డ్రైనేజీ రోడ్లు వీధిలైట్ల సమస్యలు ఉన్నాయని ఆదివారం తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్షులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.